# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 05 జనవరి, 2026 | పేజీలు :06




యాసంగి చివరి పంట వరకు నీరు అందిస్తాం 2



## ప్రాణాలు పోతేగానీ పట్టించుకోరా..?

**ప్రజాపక్షం/సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలో బస్సు స్టాప్ నుంచి రైల్వే స్టేషన్ వరకు చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం కంకర వేసి వదిలేయడంతో భారీ వాహనాల రాకపోకల కారణంగా దుమ్ము, మట్టి, కంకర రాళ్లు ఎగురుతూ ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రత్యేకించి ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ అధికంగా ఉండటంతో రోడ్డుపై ప్రయాణించడం ప్రాణాలకు ముప్పుగా మారింది. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల స్పందన లేకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుమార్గంలో జడ్పి పాఠశాల, ఈడెన్ గార్డెన్ ప్రైవేట్ పాఠశాల, యూపిఎస్ పాఠశాలలు ఉండటంతో అక్కడికి వెళ్లే విద్యార్థులు రోజూ ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగించాల్సి వస్తోంది. దుమ్ము కారణంగా విద్యార్థులు శ్వాసకోశ సమస్యలకు గురవుతుండగా వాహనాల వేగం వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే పరిస్థితి నెలకొంది. ప్రాణనష్టం జరిగితే గానీ చర్యలు తీసుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే డంబర్ వేసి రోడ్డు పనులను పూర్తి చేయాలని, లేదంటే భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.




## అంబరాన్నంటిన సిపిఐ వందేళ్ల సంబరాలు



వివరాలు మెయిన్‌లో...



## సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులు పరిశీలన



**ప్రజాపక్షం/బోధన్ :** వర్ని మండలంలోని సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనుల పురోగతిని ఆదివారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్‌తో రిజర్వాయర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత లోపం లేకుండా నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్




**ప్రజాపక్షం/బైంసా :** రానున్న మున్సిపాల్ ఎన్నికల్లో కార్యకర్తలు గెలుపే ధ్యేయంగా పని చేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సూచించారు. ఆదివారం బైంసా పట్టణంలోని ఎస్.ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో పట్టణ బిజెపి నాయకులతో, సమావేశం అయినా సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే ఆధారంగా, అందరి అభిప్రాయం మేరకు బిజెపి పార్టీ టికెట్‌లు ఖరారు అవుతాయన్నారు. ఐక్యంగా ఉంటేనే విజయం సాధించలుగుతామని అన్నారు. పట్టణంలో వాడుల వారీగా ఉన్న ఓటర్ లిస్టులో అవకతవకలు జరిగాయని నాయకులు కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. కలిసికట్టుగా ఉందామని, పార్టీ ఆదేశాలకు, శిరసావహిద్దామని నాయకులు ఈ సందర్భంగా నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు రావుల రాము, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జిల్లా కార్యదర్శి తాడేవార్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు గాలి రవితో మాజీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఉపసర్పంచ్ ఫోరం ఏర్పాటు



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మండలంలోని ఉసర్పంచ్‌లు అందరూ కలిసి సమావశం ఏర్పాటు చేసుకుని అధ్యక్షునిగా రహత్‌నగర్ సేవలాల్ ఉపాధ్యక్షులు బాబాపూర్ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి గోన్‌గొప్పుల శ్రావణ్‌కుమార్, కార్యదర్శి రూప్లాతండా అరుణ్, కోశాధికారి ప్రిపి రంజిత్, గౌరవ అధ్యక్షులు పల్లికొండ బాలయ్య, దేవక్కపేట్ లింగారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో రమేష్, నర్సింగ్, రాజేష్, రమేష్, శోభన్, ప్రేమ్ చందు, విమల్, గణేష్, సురేష్ పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న సర్పంచ్



**ప్రజాపక్షం/ముప్కాల్ :** గ్రామపంచాయతీ రాజ్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించి నముప్కాల్ సర్పంచ్ కొమ్ముల సాయవ్వ శ్రీనివాస్‌లు పద్మశాలి మార్కండేయ మందిర నిర్మాణం కోసం రెండు ప్లాట్లు (288) గజాలు స్థలం సంఘం సభ్యులకు పద్మశాలి మండల అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మదండి సువర్ణ లింగం ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో రాంకిషన్, లక్ష్మీ రాజ్యం, సుదర్శన్, చిన్నయ్య, దయానంద్, జీవన్, గంగాధర్, శ్రీనివాస్, వెంకటరమణ, శివకుమార్, మనుషులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండలంలోని ఉప్లూర్ గ్రామంలో కలిసి చదువుకున్న చిన్ననాటి తోటి స్నేహితుడు తోడేటి అజయ్ అనుకోకుండా హఠన్మరణం చెందటంతో వారి కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. నిరుపేద కుటుంబం కావటంతో అతనికి కలిసి చదువుకున్న స్నేహితులు ఆర్థిక సాయంగా రూ.61500లు కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో 1996–97 ఎస్సెస్సీ బ్యాచ్ సభ్యులు, సర్పంచ్ ఎనుగందుల శైలేందర్, శ్రీనివాస్, తిరుపతి, అజీమ్, సాయికృష్ణ, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, తిరుమలేష్, దన్‌రెడ్డి, మధుగౌడ్, నర్సయ్య పాల్గొన్నారు.



# యాసంగి చివరి పంట వరకు నీరు అందిస్తాం

### రబీ పంటలకు నీటిని విడుదల చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ నియోజకవర్గంలో యాసంగి పంటకు కడెం ప్రాజెక్టు, సదర్మాట్ బ్యారేజ్‌ల నుండి నీటిని విడుదల చేసిన నిర్మల్ డిసిసి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సదర్మాట్ కెనాల్ క్రింద పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తామని, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సదర్మాట్ బ్యారేజీకి చేయాల్సిన మరమ్మతుల విషయమై తెలియజేస్తానని, త్వరలోనే పోనకల్ దగ్గర గల బిడ్జ్ పనులు పూర్తి అయినవని దానిని ఓపెన్ చేస్తామని అన్నారు. అదేవిధంగా కడం ప్రాజెక్టు ఎడమ కాలువ నుండి నీటిని విడుదల చేశారు.కడం ప్రాజెక్టు మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం 9.40 కోట్ల ఖర్చుతో ప్రాజెక్టు పూర్తి స్థాయి మరమ్మత్తులు చేసిందన్నారు. త్వరలోనే ప్రాజెక్టులో గల పూడిక మట్టిని తొలగిస్తామని అలాగే నియోజకవర్గంలో గల రోడ్డులకు మరమ్మత్తులు చేస్తామని పేర్కొన్నారు. అనంతరం కడెం మండల కేంద్రంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులను ప్రారంభించారు. అదే విధంగా ఖానాపూర్, కడం మండల పలు గ్రామాలలో వివిధ సంఘటనలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించారు. ఆయా మండలాల్లో వివిధంగా జరిగిన కార్యక్రమలలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషన్, వైస్ చైర్మన్ మజీద్, ఆత్మ చైర్మన్ సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికని దయానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, నిమ్మల రమేష్, గంగ నరసయ్య, నేరేల సత్యనారాయణ, ద్యావతి రాజేశ్వర్, శంకర్, షౌకత్ పాషా, వెంకా గౌడ్, గంగన్న,ఇరిగేషన్ అధికారులు జెఈ, ఈఈ, ఎంపీడీవొలు, రెవెన్యూ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్లాస్‌పూర్‌లో కోతుల తరిమివేత!



వేషాధారణలతో గ్రామ ప్రజల కాపాలా

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో సర్పంచి జూపాక మమత శ్రీనివాస్ కోతులను తరిమిసేందుకు వినూత్న ఆలోచన చేశారు. ఆదివారం కొండముచ్చు, చింపాంజి వేషాధారణలతో గ్రామ శివారులో ప్రజలు కాపాలా కాస్తూ వాటిని తరిమివేశారు. ప్రజలకు కూడ భయపడని కోతులు కొండముచ్చు, చింపాంజిలకు భయపడ్తున్నాయని, అందుకే వాటి వేషధారణలను యువకులకు వేసి కోతులను తరముతున్నట్లు సర్పంచి మమత శ్రీనివాస్ తెలిపారు. మైకు ద్వారా హెచ్చరిస్తూ కర్రలతో దూరంగా వాటిని తరిమివేస్తున్నట్లు తెలిపారు. గత కొంతకాలంగా కోతులు గుంపులు గుంపులుగా నిత్యం గ్రామంలో సంచరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఇళ్లు, చెట్లపై కూర్చొని ఆస్తి నష్టం చేయడంతోపాటు ప్రజల మీద దాడి చేస్తున్నాయి. ఇంటి లోపలికి చొరబడి ఆహార వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కోతుల భయానికి పగటిపూట బయటకు రావాలంటేనే ప్రజలు భయపడ్తున్నారు. నిత్యం తలుపులు మూసివేసి ఇంట్లోనే ఉండాల్సి వస్తుందని వాపోతున్నారు. నూతనంగా గెలిచిన వెంటనే ముందుగా కోతుల సమస్యను పరిష్కరించాలని సర్పంచిని ప్రజలు కోరారు. వినూత్నంగా కోతులను తరిమివేసే ఆలోచన విజయవంతం అవుతుందా? లేదా? అని వేచి చూడాలి మరి.

# కెనాల్ నుంచి నీటితో పంటలను ఆదుకోండి

### రైతు ఐక్యవేదిక

**ప్రజాపక్షం/మోర్తాడ్ :** మోర్తాడ్ మండలంలోని గానపేట వద్ద గల వరద కెనాల్‌లో ఐదు నెలల క్రితం భారీ వర్షాలకు కెనాల్ నందు గండిపడటం జరిగింది. దాని రిపేర్ కొరకు సమయం పడుతుందని అధికారులు తెలియచేయడం జరిగింది. కానీ మోర్తాడ్ మండలంలోని మోర్తాడ్, తిమ్మాపూర్, గాండ్లపేట్ ఈ గ్రామాలకు ఉండదు లేక సుమారు 1500ఎకరాల పంట నష్టం జరుగుతుందని ఆదివారం మోర్తాడ్, కమ్మర్‌పల్లి మండలాల రైతులు రైతు ఐక్య వేదికగా ఏర్పాటు చేసుకున్నారు . అలాగే కమ్మర్‌పల్లి మండలంలోని ఉప్పులూరు, నాగపూర్ నీరులేక సుమారు ఒకే ఒక్క 1100ఎకరాల పంట నష్టం వాటిల్లుతుందని వారు ఆరో



పించారు. ప్రభుత్వం రైతుల పట్ల దయ చూపి వెంటనే రివర్స్ పంపింగ్ ద్వారా కెనాల్ లోనికి నీటిని రప్పించి పంటలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ పీఏసీఎస్ అనేక మంది రైతులు పాల్గొన్నారు.

# ఛాంపియన్‌షిప్ పోటీలలో మోర్తాడ్ విద్యార్థులు సత్తా




**ప్రజాపక్షం/మోర్తాడ్ :** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని విద్యార్థులు ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటీలకు వివిధ జిల్లాల నుంచి నుంచి 800మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం పాలెం పీఎం శ్రీ ఎంపీయుపిఎస్ స్కూల్ నుంచి ఇద్దరు విద్యార్థీనులు పాల్గొన్నారు. ఇందులో కటాస్, స్పారింగ్ పోటీలు నిర్వహించగా అండర్ 10 ఇయర్స్ విభాగంలో సాన్విక, ద్వితీయ స్థానం గెలుపొందగా, అండర్ 12 ఇయర్స్ లలిత కుమారి ద్వితీయ స్థానం గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు చాంపియన్ షిప్ ట్రోపీలు సర్టిఫికెట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ సురభి వేణుగోపాల్, అందచేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిస్ట్రిక్ ఇన్‌స్పెటర్ మాస్టర్ జోగు శివాని, పసునూరి అవినాష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల హెడ్‌మాస్టర్ లలిత, గ్రామస్తులు పలువురు అభినందించారు.

## కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎల్లలా రామ్ మోహన్ రెడ్డి తల్లి సరోజన ఇటీవల మరణించారు. ఆదివారం జరిగిన వారి దశ దినకర్మ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి, మాజీ సర్పంచ్ ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ నక్క స్రవంతిజములకర్, మాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ ,మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్, ఎల్లలా లింగారెడ్డి, మహేష్, విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/బోధన్ :** బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ మజ్దూర్ సభ ప్రాంగణంలో ఈ నెల 6వ తేదిన లయన్స్ కంటి హాస్పిటల్ రాకాసిపేట్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని కార్య నిర్వహకులు పెర్క వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంటి పరీక్షలు మంగళవారం ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. శక్కర్ నగర్‌లోని వార్డు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా గడ్డం హరీష్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా రత్నాపూర్ కాండ్లి గ్రామ సర్పంచ్ గడ్డం హరీష్ ఎన్నికయ్యారు. మండలంలోని సర్పంచులందరూ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికైనన ఇతర బాధ్యులు మండల సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షుడిగా మేడిపల్లి సర్పంచ్ సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పోచంపాడు సర్పంచ్ కొండ పద్మ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా అనంతపేట్ సర్పంచ్ ముడాస్తు సునీత రాజేశ్వర్, కోశాధికారిగా రానాపూర్ సర్పంచ్ నెహ్రూ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గడ్డ హరీష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన మండల సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని గ్రామల అభివృద్ధికి, సర్పంచుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజేశ్వర్, నరేందర్, వెంకట్ రెడ్డి, నవీన్, భీమేష్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## సర్పంచ్ విజయానందుకు సన్మానం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ మండల సత్తనపల్లి గ్రామ సర్పంచ్‌గా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన విజయానందును ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన ముదిరాజుల సన్మాన సభలో ఇటీవల ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా మండల సత్తనపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలిచిన విజయానందను,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ సన్మానించి మెమంటోను అందజేశారని, ముదిరాజ్ నాయకలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పరి శంకర్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు జిల్లా, నాయకులు, ఖానాపూర్ మండల నాయకులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రాజ్యాంగంలోని చట్టాలను తెలుసుకోవాలి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని చట్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఒడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శివరాత్రి తిరుపతి, బలవొద్దిరాజు సంఘం మండల అధ్యక్షులు మగెని మహేష్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. ఈ సందర్భంగా కొంద్ర తిరుపతి అధ్యాపకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొంద్ర తిరుపతి అధ్యాపకులు, శాలి వాహన కుమ్మరి సం ఘం మండలం అధ్యక్షులు సిరికొండ తిరుపతి,చిర్ర దిలీప్ న్యాయవాది, సామజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, శాతల్ల లక్ష్మ ణ్, వేల్పుల రాజేష్, తుడుం కార్తీక్, బలవొద్దిరాజు సంఘం సభ్యులు,మాగని రవి, ఇడగొట్టి కుమార్, సమ్మయ్య రవి, సుదీర్, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

## హరిపురం సర్పంచ్‌కి స్నేహితుల సన్మానం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ సర్పంచిగా ఎన్నికైన నూతన సర్పంచ్ మెంగని సమతతిరుపతి నివాసంలో తిరుపతి స్నేహితులు కుక్కడపు అశోక్, కుక్కల చందు కలికోట సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం మర్యాదపూర్వకంగా సర్పంచ్ దంపతులను కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కడపు అశోక్, ముత్తారం వార్డు సభ్యుడు కుక్కల చందు, కలికోట సతీష్ ఉన్నారు.

## భవన నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల సిఐటియు వివిధ కార్మిక సంఘాల కార్యాలయల నిర్మాణానికై స్థలముతో పాటు రూము కేటాయించాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు మండల కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, సిఐటియు సుల్తానాబాద్ మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు, మహిళా కార్మిక సంఘం సభ్యులు సలోని, లక్ష్మి , రమ, శోభ, పద్మ, ఈశ్వరమ్మ, విజయ, ఐలమ్మ, రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌండ్ల బ్రహ్మాచారి, గుమస్తాల సంఘం గౌరవ అధ్యక్షులు హరి కిషన్ , ఉపాధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ , వేగోళం అనిల్ , ప్రసాద్ , కుమార్, శ్రీధర్, శోభన్, రాజు, రవీందర్, బండారి స్వామి, శ్రీశైలం పాల్గొన్నారు.

# కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** రాష్ట్రస్థాయి ఛాంపియన్షిప్ కరాటే పోటీలు ఆదివారం కరీంనగర్‌లో జరిగాయి. ఈ సందర్భంగా ఈ కరాటే పోటీలలో జగిత్యాల జిల్లా పరిధిలోని మెట్‌పల్లికి చెందిన 9 మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు డిస్టిక్ చీఫ్ ఇన్స్టక్టర్ పసునూరి అవినాష్ తెలిపారు. అండర్ 10 ఇయర్స్ కటాస్, స్పారింగ్ విభాగంలో విశృతి, అక్షర, శ్రీ రాజ్, ద్వితీయ స్థానం సాధించగా, అండర్ 12 ఇయర్స్ లో ఆరాధ్య, హరి చరిత్, ప్రథమత స్థానం సాధించగా, అండర్ 14 ఇయర్స్‌లో శివ చరణ్, శ్రీవల్లి, శోభన్‌లు ప్రథమ స్థానం సాధించారు. సాధించారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్స్ కరాటే పోటీలలో వివిధ జిల్లాల నుండి నుంచి 8 వందల మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారని కరాటే మాస్టర్ అవినాష్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఛాంపియన్షిప్ ట్రోఫీలు, సర్టిఫికెట్లను టోర్నమెంట్ నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ చీఫ్ ఇన్స్టక్టర్ మాస్టర్ పసునూరి అవినాష్, కరాటే విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఛాంపియన్స్ షిప్ ట్రోఫీలో గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

# గ్రామాలలో అయోధ్య రామ రథయాత్ర



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** శ్రీహరి సత్సంగ్ సేవా సమితి శ్రీరామ ఆదర్శ జీవన ప్రచార రథయాత్ర (అయోధ్య నుండి) జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి గ్రామలలో ఆదివారం రథయాత్ర జరిగింది. శ్రీహరి సత్సంగ్ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామంలోకి అయోధ్యపురి నుండి రామ రథానికి మహిళలు మంగళ హారతుల తో పలుకుతూ గ్రామ సంకీర్ణ చేశారు.ఏకల్ అభియాన్ ద్వారా ప్రతి గ్రామంలోని బాల బాలికలకు హిందూ ధర్మ ఆచరణకై వారిలో మంచి బుద్ధి కుశలత, జ్ఞాపకశక్తి, సత్ప్రవర్తన పెంచేందుకై ప్రతి నిత్యంప్రాథమిక శిక్షణ, సంస్కార విద్య ఆచార్య మాతాజీలచే ప్రతి నిత్యం నేర్పించడం జరుగుతుందని సత్సంగ్ సభ్యులు తెలిపారు. వ్యసన విముక్తి, మహిళా జాగరణ దేశభక్తి, సేంద్రీయ వ్యవసాయం, గో సంరక్షణ, ధర్మము, ఇతర విషయాల పట్ల అవగాహన కల్పించబడుతుందని అన్నారు. ఈ రథయాత్ర లో గ్రామాల సర్పంచ్‌లు తరి రామనుజం, సంఘం అమృత,కానుగంటి లౌక్య, ఉప సర్పంచ్‌లు బర్మ మల్లయ్య, భింకర్ అఖిల్, పందిరి నర్సయ్య, దేవలయకమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ,గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

## బగుళ్ల ఆలయంలో ఎసిపి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ము త్తారం మండలం మచ్చుపేట గ్రామ శివారులోని అటవీ ప్రాంతం లో ఉన్న బగుళ్ల ఆలయం ప్రాంగణంలో కోనేరులో గో దావరిఖని ఎసిపి రమేష్ పుణ్యస్నానం ఆచరించిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అవ్వ మీ ఆరోగ్యం ఎలా ఉంది అంటూ వృద్ధులను గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆప్యాయంగా పలకరిస్తూ వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన పలువురు వృద్ధులను గోదావరిఖని ఏసిపి అటువైపు ఉదయం వాకింగ్ వస్తున్న సమయంలో బాగుళ్ళ దేవాలయ కమాన్ వద్ద ఉన్న వృద్ధులను పలకరించారు. మీ ఆలపాలన మీ కొడుకులు, కోడళ్ళు బాగా చూసుకుంటున్నారా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే ముత్తారం పోలీస్ స్టేషన్ గాని లేదా తనను కూడా స్వయంగా కలిసి తమకున్న ఇబ్బందులను చెప్పాలన్నారు. విద్యాపంలో ఉన్న మీరు ఈ వయసులో కష్టపడకుండా ఇంట్లోనే ఉంటూ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. వారి వెంట ముత్తారం ఎస్సై రవికుమార్ ఉన్నారు.

## రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి సహకరించాలి



**ప్రజాపక్షం/మల్లా- పూర్:** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు ను వాల్గొండా సర్పంచ్ తోపారపు వసంత, వాల్గొండ తండా సర్పంచ్ ధరం సో త్ సురేందర్‌లు ఆదివారం మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని కార్యాలయంలో కలిసి గోదావరి నది తీరాన ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నీ కలిసి కోరినట్లు తెలిపారు. అదేవిధంగా వేంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ ఎమ్మెల్సీ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఇరు గ్రామాల, తండాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కలిసిన వారిలో సర్పంచులు ధరమ్ సోప్ సురేందర్, గుగ్లవత్ రాజేందర్, నాయకులు కిరణ్ ఉన్నారు.

# ఘనంగా సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి ఖో ఖో ఎంపిక పోటీలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లాలో క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో నిర్వహించిన సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి ఖో ఖో ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్లవి పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి సహకారంతో జిల్లా స్థాయి ఖో ఖో ఎంపిక పోటీలను పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య, జిల్లా ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్, పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, ప్రిన్సిపాల్ జరీనా ఖాన్ హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలంపిక్ పథకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. విద్యార్థి దశలోనే క్రీడల్లో శిక్షణ పొందడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ అలవడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖో ఖో ఇండియా ప్లేయర్ గెల్లు మధుకర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సంధ్య, భాస్క ర్, పాఠశాల ఇంచార్జ్ శ్వేత, సరిత, ఉమాదేవి, అనిల్, శ్రీనివాస్, ఇమ్రాన్, అశోక్, తిరుపతి ఉన్నారు.

# జామా మసీద్ కమిటీ అధ్యక్షునిగా ఎన్నిక



**ప్రజాపక్షం /మల్లాపూర్ :** మల్లాపూర్ జామా మజీద్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. జామా మజీద్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ బాబా ఫరీద్, ఉపాధ్యక్షుడిగా రాజ్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా కాజా తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. తమపై నమ్మకం నుంచి తమను ఎన్నుకున్న జామా మజీద్ కమిటీ సభ్యులకు కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా



### పెద్దపల్లి ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంచరామి సర్పంచ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** స్థానిక పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో మండలంలోని మంచిరామి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని సర్పంచ్ ఉప్పు లక్ష్మి తిరుపతి అన్నారు. ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మంచరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చించారు. మంచరామి గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని సర్పంచ్ ఉప్పు లక్ష్మి తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే విజయ రమణారావు హామీ ఇచ్చారు. గ్రామ వార్డ్ నెంబర్లు పాల్గొన్నారు.

# సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో ఇబ్రహింపట్నం మండలంలో ఇటీవల గెలుపొందిన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను వేములకుర్తి గ్రామ నాయకులు, కీర్తన పౌల్ట్రీ ఫాం నిర్వహకులు గుజ్జె గంగాధర్ సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానంలో భాగంగా అమ్మకపెట్ సర్పంచ్ కాశీరెడ్డి బస్కర్ రెడ్డి, వేములకుర్తి సర్పంచ్ తరి రామనుజం, ఇబ్రహింపట్నం సర్పంచ్ బద్దం గోపి, యామపుర్ సర్పంచ్ కనుక నాగేష్, తిమ్మాపూర్ సర్పంచ్ బస శ్రావణ్, ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య తదితర ప్రజాప్రతినిధులను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, మాజీ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న, మాజీ సర్పంచ్ సంఘం సాగర్, నాయకులు బోనగిరి భుమేశ్, కానుగంటి శేఖర్, కోటగిరి వెంకటస్వామి, పన్నల మదవరెడ్డీ, దోనికెన రాజేష్, బుర్రి నారయణ, కాటీపెల్లీ శ్రీనివాస్, కోమ్ముల రాజు, బోడ్ల గౌతమ్, నల్ల రమేష్ ,యువకులు ,తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటించాలి ప్రమాదాలను నివారించాలి

**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్:** ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని ఏఎంవిఐ ఆసిఫ్ సూచించారు .ఆదివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన రహదారి భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ తేజారావు,లిఖిత్ కుమార్ లతో కలిసి డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని,అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. వాహనం నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడటం, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి చట్టరీత్యా నేరమని, ఇవి ప్రాణాపాయానికి కారణమవుతాయని వివరించారు. ప్రతి డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్,ఫిట్‌నెస్ సర్టిఫికేట్,ఇన్సూరెన్స్ వంటి పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.రహదారి నిబంధనలు పాటించడం వల్ల కేవలం డ్రైవర్లకే కాకుండా ప్రయాణికులకు కూడా



రక్షణ ఉంటుందని వారు పేర్కొన్నారు.ట్రాఫిక్ పోలీసుల సూచనలను గౌరవించి,ప్రమాద రహిత సమాజం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బస్టాండ్ పరిసర ప్రాంతాల ఆటో డ్రైవర్లు, సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సెయింట్ థామస్ స్కూల్‌లో ఘనంగా రహదారి భద్రత కార్యక్రమం.. నిర్మల్ టౌన్..** విద్యార్థులకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సెయింట్ థామస్ పాఠశాలలో రహదారి భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..రోడ్డుపై నడిచేటప్పుడు,వాహనాల్లో ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు.హెల్మెట్ ధరించడం,సీటు బెల్టు పెట్టుకోవడం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని తెలిపారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా ఈ నియమాలను వివరించి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# యువజన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** స్థానిక మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో శ్రీ ఓంకారేశ్వర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో సంఘం అధ్యక్షుడిగా కూన సందీప్,ఉపాధ్యక్షుడిగా అనుముల అరుణ్ కుమార్,గొజ్జ నితీష్ ఎంపికయ్యారు.అలాగే ప్రధాన కార్యదర్శిగా చుక్క సాయి కృష్ణ,కోశాధికారిగా నల్ల రాము,సహ కోశాధికారిగా కూన ప్రశాంత్ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ యువతను ఏకం చేసి సంఘం ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని,ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు.తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు,స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన సిడిపిఒ అంగన్‌వాడీ టీచర్లు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిడిపిఓ శ్రీలత అంగన్వాడీ నాయకులు,ఈ సందర్భంగా వారు నూతన సంవత్సరం పురస్కరించుకొని ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని వారిని శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశామని తెలిపారు.అదేవిధంగా అంగన్వాడీలో ఉన్న సమ్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళమని దానికి వారు సానుకూలంగా స్పందించి, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె సంపూర్ణ,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో మౌనికకు ప్రథమ బహుమతి



**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం మండలం కామన్ పెల్లి గ్రామంలోని ఒకటో వార్డులో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. వార్డు సభ్యులు తిరుమల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. పోటీల్లో కోడిజుట్టు మౌనిక ప్రథమ బహుమతి సాధించగా, కోరుట్ల జ్యోతి ద్వితీయ, ఒడిపెల్లి నికిత తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిరుమల తిరుపతి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు భవన్‌లో లూయిస్ బ్రెయిలి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/బైంసా:** అందులకు చదువు నేర్పిన గురువు లూయిస్ జయంతి వేడుకలు వికలాంగుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వికలాంగుల సంఘం నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి చిత్ర పటానికి పూల మాలలు వేసి జయంతి వేడుకలు చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు హాజరై మాట్లాడారు.అందులకు చదువు రావాలనే ఉద్దేశం తో ఒక ప్రత్యేక లిపి ని తయారు చేసిన గొప్ప వ్యక్తి లూయిస్ అని పొగిడారు.దాని వల్లే నేడు అందులు చదువు కొని అనేక రంగాల్లో ముందుకు కొనసాగుతున్నారు.అదే విధంగా దివ్యాంగ ఫౌండేషన్,దివ్యాంగ సంక్షేమ సహాయ సంఘం ఆధ్వర్యంలో బైంసా మండల్ సర్పంచ్ లకు ఆత్మీయ సన్మానం చేసారు.గ్రామ సర్పంచ్ లు వికలాంగుల కు అన్ని సంక్షేమ పతాకాల్లో అర్హులు గా గుర్తించాలని,సదరం



సర్టిఫికెట్ ల కోసం కృషి చేసి ఆదుకోవాలని సంఘం నాయకులు పంచాగుడి మహేష్,బురుగుల రాజు కోరియాదారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు సంఘం అధ్యక్షుడు గంగా మోహన్,వెంకటేష్ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు పండిత్ పటేల్,శ్రీనివాస్,బీజేపీ బైంసా రూరల్ అధ్యక్షుడు దేగాం సర్పంచ్ సుష్మరెడ్డి,సౌన సర్పంచ్,రాంటేక్ ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మహాలక్ష్మి జాతర,ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

**ప్రజాపక్షం/తానూర్:** మండలంలోని కోలూర్,గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న మహాలక్ష్మి ఆలయ జాతర ఉత్సవాలు ఆదివారంతో ముగిసింది. శనివారం రాత్రి కనుల పండుగ,బోనాలు శోభయాత్ర గ్రామ ప్రధాన విధుల గుండా అంగరంగ వైభవంగా కొనసాగింది.ఆదివారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కుస్తిపోటీలు నిర్వహించారు.ఈ కుస్తిపోటీల్లో తెలంగాణ,మహారాష్ట్ర,కర్ణాటక, మలయోదులు పాల్గొన్నారు.అదివారం పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఈ కుస్తిపోటీల్లో గెలుపొందిన ప్రథమ బహుమతి 9999 రూ,ద్వితీయ బహుమతి 5555 రూపాలు,ఆలయ కమిటీ,గ్రామ కమిటీ



వారు అందజేశారు.ఈ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండడానికి తానూర్ ఎస్సై షైక్ జుబేర్, ఆధ్వర్యంలో పోలీస్ గట్టి బందోబస్తును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడకే మాధవ్ రావ్,మాజీ సర్పంచ్లు చంద్రకల శ్రీనివాస్ రెడ్డి,శంకర్ మాజీ ఎంపిటీసీ, సురేష్ పటేల్, నాయకులు డి.నగేష్, విట్టల్, మాధవ్ రావ్,ముత్యం రెడ్డి నాగేష్ పటేల్, జ్ఞానేశ్వర్, నర్సారెడ్డి,శంకర్, రాజు, బాలాజీ, నర్సిరెడ్డి, పోషా, షాదుల్ సద్దాం, ఆలయ కమిటి, గ్రామ కమిటీ గ్రామస్తులు, యువకులు, వివిధపార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కోలూర్ గ్రామంలో ఘనంగా అన్నదానం



**ప్రజాపక్షం/తానూర్:** మండలంలోని కోలూర్, గ్రామంలో వెలసిన శ్రీ మహాలక్ష్మి జాతర ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. బీజేపీ నాయకుడు డి.నగేష్ సోదరి సోని,బావ లోలేవాడ్ మహేష్(బైంసా) ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి తానూర్ ఎస్సై షేక్ జుబేర్, స్థానిక సర్పంచ్ బొడ్కే మాధవరావు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, ఎం.శంకర్, మాధవ రావుపటేల్, తులసీరాం,నాయకులు భూమ రెడ్డి,సురేష్ పటేల్, జ్ఞానేశ్వర్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

# మాజీ ఎమ్మెల్యేని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకురాలు



**ప్రజాపక్షం/ముధోల్:** ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కుమార్తె అప్పం సులోచన ఇటీవల అనారోగ్య కారణంతో మరణించడంతో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పడకంటి రమాదేవి ఆదివారం ఆయన్నను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కష్టకాలంలో ధైర్యంగా ఉండి కుటుంబానికి అండగా నిలవాలన్నారు.భగవంతుని ఆమె ఆత్మకు శాంతి కలిగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సుదర్శన్ పటేల్, గంగారెడ్డి, కాసారం శ్రీకాంత్,గంగ భూషణ్, సుధాం రాథోడ్, సంపత్ పటేల్, గంగాధర్, అక్షయ్ పటేల్, సాయిలు, గణేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన సమ్మక్క సారలమ్మ బంగారం మొక్కులు

**ప్రజాపక్షం/కాసిపేట:** తెలంగాణలో రెండేళ్లకు ఒక సారి వచ్చే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించు కుంటున్నారు. కాసిపేట మండలంలోని కిరాణం దుకాణాల్లో బుధవారం భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం) తూకం వేయించుకొని తమ భక్తిని చాటుకున్నారు. మందమర్రి, కాసిపేట మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు మండల కేంద్రానికి చేరుకుని నిలువెత్తు బంగారం కొనుగోలు చేసేందుకు క్యూ కట్టారు. దీంతో ఆయా ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. జాతర సమయంలో విపరీతమైన జన సందోహం ఉండే అవకాశం ఉన్నందున ముందస్తుగానే



మేడారం వెళ్లి మొక్కులు తీర్చుకుంటున్నామని భక్తులు పేర్కొన్నారు. తమను నిండు నూరేళ్ళ చల్లగా కాపాడాలని వేడుకొంటూ భక్తులు ఇప్పటికే గ్రామాల్లో సమ్మక్క పండుగను నిర్వహించుకుంటున్నారు.

# జామ్ సర్పంచ్ రవళి విలాస్ దంపతులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామ సర్పంచ్ కరిపే రవళి విలాస్ దంపతులను ఆదివారం నిర్మల్ ఉమ్మడి పరిషత్ మాజీ అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానించారు.గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తూ గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని సూచించారు.కులాలకు మతాలకు,రాజకీయాలకతీతంగా ప్రజలతో మమేకమై వ్యక్తిగత,సామాజిక సేవలు అందించడంలో ముందుండాలని పేర్కొన్నారు.

## మునురుకాపు కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**నిర్మల్ జిల్లా కేంద్రం కూరన్నపేట్ మున్నూరు కాపు సంఘంలో శ్రీ వెంకటేశ్వర మున్నూరు కాపు కార్యవర్గానికి ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షునిగా గుర్రం సత్యనారాయణ అధ్యక్షుడు ఓడ్నం నరేందర్, ఉపాధ్యక్షుడు జంగిలి గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి పోలా శ్రీనివాస్, కోశాధికారి కుంటాల వేణు, సంయుక్త కార్యదర్శి జంగిల్ శేఖర్, సలహాసభ్యులు జంగిల్ దాసు, ఆకుల లక్ష్మణ్ ఎన్నికయ్యారు.. ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులను పూలమాలతో సత్కరించారు.

## మండల సర్పంచ్‌ల కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/లక్ష్మణచాంద:**మండల సర్పంచుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో మండల సర్పంచుల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల సర్పంచుల కార్యవర్గ సంఘం అధ్యక్షుడిగా మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మల్లేష్ యాదవ్, సభ్యులుగా బూసి ముత్యం, ఒడ్నాల వెంకట్, పనుపుల నరేష్, బి.ముత్యం, అబ్బడి పుష్ప, ఐట్ల లక్ష్మి, సంఘం రాజ్యలక్ష్మి, పడిగెల లక్ష్మిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, నిర్మల్ ఏఎంసి వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, నరేష్ రెడ్డి ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు పండుగలు ప్రతీక

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**సంస్కృతీ సంప్రదాయాలకు పండుగలు ప్రతీకగా నిలుస్తాయని గ్రీన్‌వుడ్ పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో రంగు రంగుల ముగ్గులు, వివిధ రకాల ఆహ్లాదకరమైన కార్యక్రమాలు, భోగి మంటలు, పాలపొంగులు, హరిదాసులు, గాలి పటాలు,సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణం కల కలలాడింది. విద్యార్థులు సృజనాత్మకత,కళా ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులు తమ తల్లుతో కలిసి ప్రకృతి దృష్యాలు, ఈ సందర్భంగా పాఠశాల కరస్పండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతీ సంప్రదాయయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం ముగ్గుల పో టీల్లో గెలుపొందిన మొదటి బహుమతి మచ్చ సౌజన్య 2016, రెండవ బహుమతి చల్లూరి కళ 1516, మూడవ బహుమతి పోటు రజిని 1016 నగదుగా అందించారు.

## జనగామ డివిజన్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను వన్‌టౌన్‌లో కలపండి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామను యైటింక్లయిన్ కాలనీలోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కలపాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జనగామ డివిజన్ గతంలో గ్రామ పంచాయతీ గా ఉందని అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉందని, దీని వల్ల డివిజన్ ప్రజలకు ఎమైనా అవసరం గా నీ, శాంతి భద్రతల సమస్య ఉంటే 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని , అదేవిధంగా గ్రామ పంచాయతీ గా ఉన్న జనగామ గ్రామం నోటిఫైడ్ ఏరియా, మున్సిపల్ నుంచి కార్పొరేషన్ లో విలీనం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ జనగామ డివిజన్‌కు ఐదు కిలోమీటర్ల దూర ంలో ఉన్నందున ఇందులో విలీనం చేసి డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## దొడ్డిదారిన గెలవాలని కాంగ్రెస్ కుట్ర

**ప్రజాపక్షం/మంచిర్యాల:**అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ డివిజన్లను తమకు అనుకూలంగా మార్చుకొని తప్పుల తడకలతో కూడిన ఓటరు జాబితాను తయారుచేసి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో దొడ్డిదారిన గెలవాలని చూస్తోందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వంగపల్లి వెంకటేశ్వర్ రావు ఆరోపించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి గర్మిళ్ల జోన్ కమిటీ సమావేశం జోన్ అధ్యక్షులు అమీర్ శెట్టి రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. రాబోయే నగర పాలిక ఎన్నికలపై బూత్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు ఎన్నికల సన్నాహక సమలోచనలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్మిళ్ల జోన్ పరిధిలోని 16 కార్పొరేషన్ డివిజన్లకు గాను ఒక్కో డివిజన్‌కు ఆయా ఓటర్ జాబితా ఆధారంగా ఒక కన్వీనర్, ఇద్దరు కోకన్వీనర్లు, వీరితో పాటు 25 మంది కార్యకర్తలతో కూడిన ఎన్నికల ప్రచార కమిటీని నియమించాలని నిర్ణయించారు. అధికార యంత్రాంగం అధికార పార్టీకి వత్తాసు పలకకుండా ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటించి ఓటరు జాబితాలో జరిగిన అనేక అవకతవకలపై ఫైనల్ జాబితా ప్రచురణకు ముందుగానే తప్పులను సవరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ గతంలో



ఇచ్చిన హామీలైన డంపు యార్డు, రాళ్లవాగు లాంటి సమస్యలు నెరవేర్చాలని, పట్టణంలో లోపించిన మౌలిక సదుపాయాల పై అధికార యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమైందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లు అయినా నగర అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఎన్నికల ప్రభారీలు గోపతి రాజన్న, గడ్డం సామి రెడ్డి, బెల్లంకొండ మురళి, మోట పలుకుల తిరుపతి, అశ్వంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేరడికొండ శ్రీనివాస్, ముచ్చకుర్తి కిషోర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తి రక్షణ ఉద్యమంలో ఇస్కఫ్ పాత్ర అమోఘం

**ప్రజాపక్షం/హనుమకొండ :** దేశంలో రాజ్యాంగ విలువలై న ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ, లౌకిక విధానం, అందరికీ విద్య, వైద్యం, సమ న్యాయము, సంస్కృతుల మధ్య పరస్పర గౌరవం పరిరక్షింపబడాలని ఇండియన్ కల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ ఉద్యమిస్తుందని హైకోర్టు న్యాయవాది,రాష్ట్ర ఇస్కఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి ప్రభాకర్ రావు తెలిపారు. ఆదివారం ఎర్రం శెట్టి రాఘవ రావు అధ్యక్షతన హనుమకొండలోని హరిత హోటల్లో ఇస్కఫ్ జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కడారి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భిన్న సంస్కృతులు, అనేక ప్రాంతాలు,విభిన్న భాషలు, మతాలు ఉన్న ఈ విశ్వంలో ఐక్యత స్నేహ బంధాలను పెంపొందించుటకు ఇస్కఫ్ కృషి చేస్తుందన్నారు. వెనుజులా దేశ అధ్యక్షుడిని వారి సహచరురాలని ఎత్తుకెళ్లడం అంతర్జాతీయ గుండాయిజం అని తీవ్రంగా ఖండించారు. వెనిజులా పై బాంబుల వర్షాన్ని వెంటనే నిలిపివేయాలని బందీలోకి తీసుకున్న వెనుజులా అధ్యక్షుడిని, అతని భార్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న హైదరాబాదులో ఇస్కఫ్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.జాతీయ ఇస్కఫ్ మహాసభలు తమిళనాడులోని చెన్నైలో జనవరి 30, 31 ఫిబ్రవరి 1 తేదీలలో జరగబోతున్నాయని, అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమిటీ గౌరవ అధ్యక్షులుగా పి సమ్మయ్య, ప్రొఫెసర్ పి. రవీందర్, జిల్లా అధ్యక్షులుగా ఎర్రం శెట్టి శ్రీ రాఘవరావు,ఉపాధ్యక్షులుగా దొమ్మాటి ప్రవీణ్ కుమార్, వి. శ్యామ్ కిషోర్, రమేష్, ఆ ర్. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా నేదు సహాయ కార్యదర్శులుగా మదాసి బాబు, వి. శ్రీ రాములు, ప్రదీప్ కుమార్ గూడెం సునీత, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సర్పంచ్‌లు సేవాభావంతో రాణించాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కక్షలు కార్పణ్యాలకు తావివ్వకుండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన పద్మశాలి ప్రజా ప్రతినిధులు సేవాభావంతో పనిచేసి రాణించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి పిలుపు నిచ్చారు.పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,పద్మశాలి డాక్టర్స్ అసోసియేషన్,పద్మశాలి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను 'విక్టరీస్ ఫెలిసిటేషన్' నిర్వహించారు.హంటర్ రోడ్ లోని వేద బంక్వేట్ హాల్ జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ మేయర్ గుండు సుధారాణి,వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు లు హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు,అఖిల భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి నరేంద్ర కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి కీలకమని అన్నారు.కార్యక్రమంలో పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ ప్రతినిధులు చెరుకు వేణుప్రసాద్,బండారి ప్రమోద్ కుమార్,దాసరి ధనుంజయ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పద్మశాలి జర్నలిస్టుల అసోసియేషన్ కోశాధికారి,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత స్వాగతోపన్యాసం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతూ హోటల్ శంకర్ మృతి

**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపురం గ్రామానికి చెందిన హోటల్(తూనం) శంకర్ మండల, గ్రామ ప్రజలకు సుపరిచితుడు హోటల్ పేరునే తన ఇంటి పేరుగా మార్చి అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా ఖానాపురం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, మాజీ ఎంపిటిసి బోడపూలు నాయక్, నాయకులు అజహర్, తరాల శ్రీనివాస్, వడ్డే రాజశేఖర్, తోటకూరి కిషన్, డెంకల వెంకటేశ్వర్లు, గంగాపురం రాజు, మల్లం దుర్గయ్య, ఓర్సు రవి, తూనం నాగరాజు, మడత బిక్షపతి, చాగంటి వెంకటేశ్వర్లు, బోడ దేవా, కుందనపెల్లి సుధాకర్, మలికంటి వెంకన్న,తోటకూరికుమారస్వామి,కుందనపల్లివీరన్న,పాల్గొన్నా రు.

## ఈనెల 10 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షలు: డిఇఒ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ (టిసిసి) పరీక్షలు ఈనెల 10 నుండి 13 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం.రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి సామల రమేష్ సంయుక్తంగా తెలియజేశారు. హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు అని, డ్రాయింగ్ విద్యార్థులు డ్రాయింగ్ సామగ్రిని వెంట తెచ్చుకోవాలని, టైలరింగ్ విద్యార్థులు కుట్టు మిషన్ తీసుకొని పరీక్షా కేంద్రంకు రావాలని పరీక్షా కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాల్ పల్లి నందు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

## నేడు ఓటర్ల ముసాయిదాపై రాజకీయ పార్టీలతో సమావేశం

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**నేడు మున్సిపాలిటీ ఓటర్ల ముసాయిదాపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కే.ఉదయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రం ఆదేశానుసారం పట్టణ స్థానిక సంస్థలకు జరుగు ఎన్నికలకు సంబంధించి వార్డుల వారిగా ఎలక్ట్రోల్ రోల్ ముసాయిదా ఎన్నికల ప్రచురణ విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ ముసాయిదాపై సోమవారం న ఉదయం 10:30 కు మున్సిపల్ కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున పట్టణంలోని రాజకీయ పార్టీల అధ్యక్షులు/కార్యదర్శులు తగు సమయానికి హాజరు కాగలరని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడికి సన్మానం

**ప్రజాపక్షం/రేగొండ :**పద్మశాలి సంఘంలోని వివిధ విభాగాల నాయకుల ఆధ్వర్యంలో ఉపసర్పంచుల ఫోరం రేగొండ మండల అధ్యక్షుడు ఎల్లడి నరేష్ ను ఆదివారం హన్మకొండ లోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి మెమోంటోతో సత్కరించారు. నిరంతరం ప్రజా సేవలో ఉంటూ ప్రజా ప్రతినిధిగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. సన్మానించిన వారిలో మేయర్ గుండు సుధారాణి, మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ రాములు, అఖిల భారత పద్మశాలి సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు రాజశేకర్, వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, డీమ్ బాయ్ టీవీసీఈవో వేముల సదానందం, వరంగల్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెసిడెంట్ మెండు రవీందర్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, డాక్టర్స్ అసోసియేషన్ కూరపాటి రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా కమిటీలో అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తనకు జిల్లా కమిటీలో అవకాశం కల్పించాలని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టి మండల సీనియర్ నాయకులు అల్వాల రమేష్ డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతిని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్లో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్, డీసీసీ అధ్యక్షులు లకావత్ ధన్వంతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా కమిటి పునర్ నిర్మాణ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, అబ్జర్వర్స్‌గా అన్వేష్‌రెడ్డి, లింగం యాదవ్ హాజరు కాగా రమేష్ డీసీసీ అధ్యక్షులు ధన్వంతిని తనకు జిల్లా కమిటీలో కార్యదర్శిగా నియమించాలని కోరడం జరిగింది.

